క్లుప్తంగా

పోటాపోటీగా దాఖలైన దరఖాస్తులు

ఇల్లెందు: ఇల్లెందు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న ఆశావహ అభ్యర్థులు పోటాపోటీగా దరఖాస్తులను సమర్పిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఇల్లెందు నియోజకవర్గ కౌంటర్‌లో ఎనిమిది దరఖాస్తులు అందజేశారు. చీమల వెంకటేశ్వర్లు, డాక్టర్ జి.రవి, సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి, కామేపల్లి జెడ్పీటీసీ సభ్యుడు వెంకటప్రవీణ్‌నాయక్, భూక్యా దళ్‌సింగ్‌నాయక్, బాలాజీరావునాయక్, మంగీలాల్‌నాయక్, చంద్రకళ తదితరులు అందజేశారు. ఈ నెల 25 వరకు కాంగ్రెస్ ఆశావహ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటికే ఎనిమిది మందికి చేరగా మరో ఎనిమిది మంది వరకు దరఖాస్తు చేసే అవకాశం ఉందంటున్నారు.

రాజకీయ జోక్యం ఉండొద్దు..



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: రాజకీయ జోక్యం లేకుండా గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శారదకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా గృహలక్ష్మి పథకానికి నిరుపేదలను గుర్తించి ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో వల్లమల్ల చందర్‌రావు, గార్లపాటి వెంకటి, ఊడల వెంకటేశ్వర్లు, లకావత్ శ్రీను, ఇల్లంగి సీతారాములు, బొల్లు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

చుంచుపల్లి: మొక్కలు నాటడం, సంరక్షణే ధ్యేయంగా ఏళ్ల తరబడి కృషి చేస్తున్న రాజశేఖర్ సేవలు అభినందనీయమని జిల్లా అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్ అన్నారు. స్థానిక సెంట్రల్ పార్క్‌లో డీఎఫ్‌ఓను సోమవారం రాజశేఖర్ కలిశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ అప్పయ్య, అటవీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇఫ్టూ మాజీ నాయకుడు మృతి

ఇల్లెందు: ఇఫ్టూ అనుబంధ జీఎల్‌బీకేఎస్ మాజీ బ్రాంచ్ కార్యదర్శి ఆనాటి వెంకటేశ్వర్లు సోమవారం మృతి చెందారు. ఆయన మృతికి ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు జె.సీతారామయ్యతోపాటు ఎన్డీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

పాల్వంచరూరల్: అటవీశాఖలో మూడేళ్లకు పైగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నాయకులు సోమవారం ఎఫ్‌డీఓ తిర్మల్‌రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పవన్‌కుమార్, ఎస్.మహీధర్, శంకర్, టి.నాగరాజు, కె.రాము, రమేశ్, కొమరం రమేశ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

సీనియారిటీ ప్రకారం పదోన్నతి ఇప్పించాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలోని వెల్డర్లకు సీనియారిటీ ఆధారంగా ఈపీ వెల్డర్లుగా పదోన్నతి ఇవ్వాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో సోమవారం వారు టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎలక్ట్రీషియన్లు, ఈపీ ఫిట్టర్ల మాదిరి తమను కూడా సీనియారిటీ ప్రకారంగా నోటిఫికేషన్ విడుదల చేసి తీసుకోవాలని కోరారు. ఎండీ రజాక్, దేవా వెంకటేశం, వెంకటేశ్, కూసన వీరభద్రం, మురళీకృష్ణ, ఎండీ జానీ, ప్రదీప్, రాంపండి బాబు, లక్ష్మన్, రవి, సలీంపాషా, రమేశ్, అజయ్‌బాబు, మోహన్‌రాజు పాల్గొన్నారు.

23న రేణుకాచౌదరి పర్యటన

ఇల్లెందు: కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. మంగళవారం రాత్రి కొత్తగూడెం చేరుకోనున్న ఆమె బుధవారం ఉదయం కొత్తగూడెంలో జరిగే ప్రజాచైతన్య సభలో మాట్లాడుతారు. ఆ తర్వాత ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో వరదల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించి గుండాల మండలం జగ్గాయిగూడెంలో పల్లెనిద్ర చేస్తారని కాంగ్రెస్ నాయకుడు కొరివి వెంకటేశ్వర్లు సోమవార ఒక ప్రకటనలో తెలిపారు.

రేషన్ కార్డుదారులందరికీ 'గృహలక్ష్మి' ఇవ్వాలి

టేకులపల్లి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని రేషన్‌కార్డు ఉన్న నిరుపేదలందరికీ వర్తింపజేయాలని పీఏసీఎస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నేత లక్కినేని సురేందర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. షరతులు లేకుండా అర్హులను ఎంపిక చేయాలని పేర్కొన్నారు.

ప్రకృతి వనం.. కళావిహీనం

- ఏడాదిలోనే మొక్కలను కప్పేసిన గడ్డి
- పర్యవేక్షణ లోపంతో నిరాదరణ
- ఇదీ ఇల్లెందు పట్టణ ప్రకృతి వనంలో పరిస్థితి



పట్టణ ప్రకృతి వనం ముఖద్వారం



పట్టణ ప్రకృతి వనంలో నాటిన మొక్కలు కనిపించకుండా పెరిగిన పిచ్చిమొక్కలు

ఇల్లెందు: ఒకనాడు కళకళలాడిన పార్క్ నేడు వెలవెలబోతోంది. పర్యవేక్షణ కొరవడటంతో గడ్డి పెరిగి అంధవికారంగా మారింది. గత ఏడాది స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం నేడు కళాహీనంగా మారింది. ఏడాది కాలంగా పర్యవేక్షణ లేకపోవటం వల్ల పార్క్‌లో మొక్కల కంటే ఏపుగా పిచ్చి మొక్కలు గడ్డి చెత్తా చెదారం పెరిగింది. ఫలితంగా పట్టణ ప్రకృతి వనం కనిపించకుండా పోయింది. గత ఏడాది ఆగస్టు 10న 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ పార్క్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట పట్టణ ప్రకృతి వనంలో 75 ఏళ్ల మువ్వన్నెల రంగుల ఆకారంలో చిత్రం ఏర్పాటు చేసి పార్క్‌లో మొక్కలు నాటారు. ఏడాది కాలంలో పట్టణ ప్రకృతి వనం తన ఆకృతిని కోల్పోయింది.

పర్యవేక్షణ లేదు..

ఏడాది కాలంగా పట్టణంలోని పార్క్‌ల పర్యవేక్షణ కొరవడింది. మొక్కలు నాటిన తర్వాత అవి ఏపుగా ఎదిగినప్పటికీ వాటిలో అంతర్భాగంగా ఖాళీ స్థలంలో గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. చుట్టూ ఫెన్సింగ్ కూలి పోయి పశువులు సంచరిస్తున్నాయి. ప్రభుత్వం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ పార్క్‌లు పర్యవేక్షణ లోపం కారణంగా కళాహీనంగా మారాయి. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఈ పార్క్‌లో నాటిన మొక్కల కంటే పిచ్చి మొక్కలే బలంగా ఏపుగా పెరిగాయి. ఈ పార్క్‌లకు ప్రజల సందర్శన లేదు. కేవలం పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన పార్క్‌గా మారిపోతున్నాయి. వీటిలోకి వీక్షకులు, సందర్శకులు వచ్చి సేదతీరుతున్న దాఖలాలు లేవు.

పార్క్‌లను తీర్చిదిద్దాలి



పట్టణంలో ఏర్పాటు చేసిన పార్క్‌లు ప్రజలు సేద తీరడం కోసం, ఆహ్లాదం కోసం ఉపయోగపడాల్సి ఉంది. కానీ, ఈ పార్క్‌లకు ప్రజలు రాకపోవడంతో అంధవికారంగా మారాయి. పర్యవేక్షించే వారు లేరు. ఇప్పటికైనా పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలి. పచ్చదనం ఉట్టిపడేలా మార్చాలి.

–హరికృష్ణ, ఇల్లెందు

పర్యవేక్షణకు నిధులు కేటాయించాలి



లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం పర్యవేక్షణ కోసం నిధులు కేటాయించాలి. పర్యవేక్షణ లేకపోతే పార్కులు దెబ్బతింటాయి. ఒక్కోమొక్కను సాకటం ఎంతో కష్టం. అలాంటిది పార్కులలో నాటిన మొక్కలను సక్రమంగా పెంచుతూ వాటికి రక్షణ కూడా కల్పించాలి.

–హరీశ్‌గౌడ్, ఇల్లెందు

అన్ని పార్కులపై పర్యవేక్షణ



పట్టణంలోని అన్ని పార్కులు పరిశీలించిన తర్వాత పర్యవేక్షణ పెంచుతాం. మొక్కలకు పటిష్ట రక్షణ చర్యలు చేపడుతాం. ప్రజలు పచ్చదనాన్ని ఆస్వాదించాలి. పార్కులు సందర్శిస్తే ఉపయోగంగా ఉంటుంది. అలాంటప్పుడు వాటి మీద పర్యవేక్షణ కూడా పెరుగుతుంది.

–కుమారస్వామి, కమిషనర్, ఇల్లెందు

బీజేపీ పాలనలో అవినీతి లేదు



మాట్లాడుతున్న గోవా ఎమ్మెల్యే అమౌంకర్

చుంచుపల్లి: దేశ ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో ఎలాంటి అవినీతి జరగలేదని గోవా రాష్ట్ర ఎమ్మెల్యే సంకల్ప అమౌంకర్ అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియాలో మేరా మిట్టి – మేరా దేశ్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అమౌంకర్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారత సైన్యానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు సమకూర్చారని, దేశంలో పేదలకు లక్షల కొద్దీ ఇళ్లు నిర్మించారని, రామజన్మ భూమి విషయాన్ని పరిష్కరించి, అందరికీ ఆమోదయోగ్యంగా రామాలయం నిర్మాణం చేపట్టారన్నారు. 370 ఆర్టికల్‌ను రద్దు చేసి కశ్మీర్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన సాగేలా చూశారని చెప్పారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న అనేక పథకాలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తోందని, కానీ, ఎక్కడా కేంద్రం పేరును ఉచ్చరించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేంద్రబాబు, ఆకుల నాగేశ్వరరావు, బైరి నిర్మల, యడ్లపల్లి శ్రీనివాస్, రవిగౌడ్, బడే రమేశ్, లక్ష్మణ్‌కుమార్, కేశవ సత్యనారాయణ, స్వప్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో 'గృహలక్ష్మి' అమలు చేయాలి

కొత్తగూడెంఅర్బన్: రామవరం ప్రాంత ప్రజలకు గృహలక్ష్మి పథకం అమలు చేయాలని, పథకంలోని ఇంటి స్థలానికి రిజిస్టర్ పట్టా కావాలనే నిబంధనను రామవరం ప్రాంతానికి సడలింపు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి రామవరంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆట్టహాసంగా గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇప్పుడు ఇంటి స్థలానికి రిజిస్టర్ పట్టా ఉంటేనే పథకం వర్తిస్తుందనే నిబంధన విధించడం సరికాదని పేర్కొన్నారు. ఈ నిబంధన ద్వారా రామవరం ప్రాంత ప్రజలకు గృహలక్ష్మి పథకం విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 36 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నపుడు 29 వార్డులు మున్సిపల్ పరిధి, 7 వార్డులకు ఏజెన్సీ ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు. రామవరం ప్రాంతం నుంచే రెండు పర్యాయాలు చైర్‌పర్సన్‌గా ఎన్నికైనప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి నిబంధన లేకుండా 1,050 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి, అల్లకొండ శరత్, గుడివాడ రాజేందర్, మాలోత్ వీరునాయక్, చెనిగారపు నిరంజన్‌కుమార్ పాల్గొన్నారు.

24న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఉమర్

సింగరేణి(కొత్తగూడెం): కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ నెల 24వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఉమర్ కోరారు. సోమవారం పోస్టాఫీస్ సెంటర్‌లో సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయమే ఆధారంగా ఉన్న దేశంలో ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసే విధానాలు అమలు చేస్తున్నారని, ఇప్పటికైనా ఇలాంటి విధానాలను విడనాడాలని సూచించారు.

టికెట్ కేటాయింపులపై సంబురాలు



సూపర్‌బజార్(కొత్తగూడెం): బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇల్లెందు: తెలంగాణ తల్లి విగ్రహానికి మాలలు వేస్తున్న బీఆర్ఎస్ నేతలు



జూలూరుపాడు: మిఠాయి తినిపించుకుంటున్న మదన్‌లాల్ వర్గీయులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వరరావుకు ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్ కేటాయించడంపై బీఆర్ఎస్ శ్రేణులు బస్టాండ్ సెంటర్లో సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాపు సీతాలక్ష్మి, బాదావత్ శాంతి, సోన, రాంబాబు, వీరహనుమంతరావు, కూచిపూడి జగన్, బత్తుల వీరయ్య, అన్వర్ పాషా, వనమా రాఘవేంద్రరావు, ఎంఏ రజాక్, భీమా శ్రీధర్, రావి రాంబాబు, యూసుఫ్, కంభంపాటి దుర్గాప్రసాద్, మసూద్, సుందర్‌రాజ్, కొండా స్వామి, పరంజ్యోతిరావు, కాపు కృష్ణ, పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ : కొత్తగూడెం అభ్యర్థిగా వనమాను ప్రకటించడంపై డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంబురాలు జరిగాయి. ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరామ్మూర్తి, రామలింగం, విజయ్, ప్రవీణ్, నారాయణ, ప్రకాశ్‌రావు, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, రాజశేఖర్, చిరంజీవి, రామారావు, వీరన్న, రామారావు, ఆనంద్, గిరి, మస్తాన్, సురేశ్, రాంబాబు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: కాగా, కొత్తగూడెం అభ్యర్థిగా వనమాను ప్రకటించడంపై జీవీఎస్ చౌదరి, కొల్లు పద్మ హర్షం వ్యక్తం చేశారు.

ఇల్లెందులో..

ఇల్లెందు: ఎమ్మెల్యే హరిప్రియకు సీటు దక్కటంతో సోమవారం ఇల్లెందులో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఎస్.రంగనాథ్, శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక, ధనలక్ష్మి, కొక్కు సరిత, నాగరాజు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, హైదరాబాద్‌లోనూ హరిప్రియ వెంట ఉన్న కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు హరిప్రియ దంపతులను సత్కరించారు.

ఇల్లెందు మండలంలో..

ఇల్లెందురూరల్: మండలంలోని ఒడ్డుగూడెం, కొమరారం, సుభాష్‌నగర్, బాలాజీనగర్ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తలు బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి: మండలంలో నిర్వహించిన సంబురాల్లో బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు, చీమల సత్యనారాయణ, కిషన్, శ్రీనివాసరాజు, శ్రీనివాస్‌చౌదరి, శివ, శ్యాం, బాలకృష్ణ, మౌలానా, శంకర్, పూల్‌సింగ్, రాజా, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో మదన్‌లాల్ వర్గీయులు..

జూలూరుపాడు: వైరా ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థిగా బానోత్ మదన్‌లాల్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో సోమవారం జూలూరుపాడులో మదన్‌లాల్ వర్గీయులు, బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నుంచి పాపకొల్లు క్రాస్ రోడ్ వరకు బీఆర్ఎస్ శ్రేణులు, అనుచరులు ర్యాలీ నిర్వహించి, చంద్రగొండ క్రాస్ రోడ్ వద్ద బాణసంచా కాల్చారు. చావా వెంకటరామారావు, మూడ్ చిట్టిబాబు, దుద్దుకూరి నాగేశ్వరరావు, మంగముడి నాగేశ్వరరావు, మాలోత్ నరసింహారావు, బానోత్ చందర్, బానోత్ శంకర్, బానోత్ హరిలాల్, నిమ్మటూరి కనకయ్య ఉన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి



కనకయ్యను సన్మానిస్తున్న వ్యాపారులు

ఇల్లెందు: సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఆ పార్టీ నాయకుడు, భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు సుదర్శన్ కోరీ, పత్తి స్వప్న, శ్రీను, మసూద్, వీరూ, జీవీ భద్రం, వెంకటనారాయణ, మహబూబ్, సైదుమియా, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, బోగ నందకిశోర్, స్వాతి, చుక్కమ్మ పాల్గొన్నారు.

ఇద్దరు పంచాయతీ కార్మికుల తొలగింపు

సుజాతనగర్: మండలంలోని రాఘవాపురంలో పని చేస్తున్న ఇద్దరు పంచాయతీ కార్మికులను విధుల్లో నుంచి తొలగించిన నేపథ్యాన ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గ్రామానికి చెందిన మొగిలి నాగేశ్వరరావు, గార్ల లవయ్య నాలుగేళ్లుగా మల్టీపర్పస్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల 34 రోజుల పాటు జరిగిన పంచాయతీ కార్మికుల సమ్మెలో వీరిద్దరూ పాల్గొన్నారు. ఆ సమయంలో విధుల్లోకి రావాలంటూ పంచాయతీ కార్యదర్శి కోరగా నిరాకరించడంతో తాత్కాలికంగా ఇద్దరు కార్మికులను పనిలో పెట్టుకున్నారు. అయితే, సమ్మె ముగిశాక ఈ నెల 9వ వీరు వెళ్తే పాలకవర్గం తీర్మానం మేరకు తొలగించామని ఉద్యోగులు చెప్పడంతో ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రహీమ్‌ను వివరణ కోరగా.. నాగేశ్వరరావు, లవయ్య సరిగా పనిచేయడం లేదంటూ ఫిర్యాదులతో పాలకవర్గం తీర్మానం మేరకు తొలగించామే తప్ప సమ్మెలో పాల్గొనడం కారణం కాదని తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కేఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల నుంచి ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. డీఆర్‌ఓ రవీంద్రనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.5,177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మన ఊరు – మన బడి పథకం కిందకు చేర్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. 8 వేల ఉపాధ్యాయ పోస్టులు, 12 వేల అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్, భయ్యా, అభిమన్యు, అభిమిత్ర, నాగకృష్ణ, కేశ సందీప్, భవ్య, అనిల్, శ్రవణ్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో కేంద్ర బృందం తనిఖీ



పోలారంలో కేంద్ర బృందం ప్రతినిధులతో అధికారులు

ఇల్లెందురూరల్: మండలంలోని పోలారం, సుదిమళ్ల గ్రామాల్లో సోమవారం కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది. ఆయా గ్రామ పంచాయతీల్లో ఇంకుడుగుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, వైకుంఠ ధామం, డంప్‌షెడ్లను కేంద్ర బృందం ప్రతినిధులు పరిశీలించారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లలోకి వెళ్లి నిర్మాణాలను తనిఖీ చేశారు. వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్యం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ చిరంజీవి, కార్యదర్శులు ఉప్పు దీప్తి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే క్వారీలను నిర్వహించాలి



మాట్లాడుతున్న పానిశెట్టి వెంకటేశ్వర్లు

పాల్వంచరూరల్: పాల్వంచ ప్రాంతంలో ప్రభుత్వమే ఇసుక, మట్టి, కంకర క్వారీలను నిర్వహించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీల్లో రూ.215 కోట్ల పనులను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ పనులకు కావాల్సిన ఇసుక, కంకర, మట్టి క్వారీలకు మాత్రం కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల్లో అనుమతులు లభించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వమే ఇసుక, కంకర, మట్టి క్వారీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మానూపురి ప్రభాకర్, రాపాక రమేశ్, మాలోతు ప్రశాంత్‌నాయక్, మాధారపు లక్ష్మణ్, విజయ్ పాల్గొన్నారు.

సమ్మెతో నిలిచిన వైద్యసేవలు

జూలూరుపాడు: సెకండ్ ఏఎన్ఎంలు సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో సమ్మెకు దిగడంతో హెల్త్ సబ్ సెంటర్లు మూతపడ్డాయి. జూలూరుపాడు పీహెచ్‌సీ పరిధిలో 9 హెల్త్ సబ్ సెంటర్లు ఉండగా కాకర్ల, అనంతారం హెల్త్ సబ్ సెంటర్లలో ఇక్కట్లు ఎదురవుతున్నాయి. కాకర్ల సెంటర్‌లో ఏఎన్ఎం పోస్టు ఖాళీగా ఉండగా, అనంతారం హెల్త్ సబ్ సెంటర్ ఫస్ట్ ఏఎన్ఎం సెలవులో ఉన్నారు. దీంతో ఈ రెండు సెంటర్లలో సెకండ్ ఏఎన్ఎంలే వైద్యసేవలు అందిస్తుండగా వారి సమ్మెతో మూతపడ్డాయి. ఈ విషయంపై పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రాకేశ్‌కుమార్‌ను వివరణ కోరగా ఆయాసెంటర్లకు హెల్త్ సూపర్‌వైజర్లను ఇన్‌చార్జ్‌లుగా నియమించామని తెలిపారు. పిల్లలు, గర్భిణులకు బుధవారం, శనివారం వ్యాక్సినేషన్ కోసం ఫస్ట్ ఏఎన్ఎంలను డిప్యూటేషన్‌పై కేటాయిస్తున్నామని, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆశ కార్యకర్తలతో యథాతథంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

ఆర్టిజన్‌ల సమస్యలు పరిష్కరించాలి



సీఎండీకి వినతిపత్రం అందిస్తున్న వజీర్

పాల్వంచ: జెన్‌కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535) ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ విద్యుత్ సౌధలో సీఎండీ డి.ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు వజీర్ మాట్లాడారు.. కార్మికుల గ్రేడ్, స్టేషన్ వారీగా సీనియారిటీ ప్రకటించాలని, ప్రొహిబిషన్ పీరియడ్ డిక్లరేషన్ చేయాలని, విద్యార్హతను బట్టి పదోన్నతి ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై ప్రజలకు అవగాహన



నమూనా ఈవీఎంలో ఓటు వేస్తున్న వ్యక్తి

ఇల్లెందురూరల్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఈవీఎంలలో ఓటు ఎలా వేయాలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. పలు గ్రామ కూడళ్లలో ప్రత్యేకంగా ఈవీఎంలను ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. ఈవీఎంలపై గుర్తులు ఎక్కడ ఉంటాయి.. పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు ఎక్కడ ఉంటాయి.. ఎంచుకున్న వారికి ఓటు వేయాలంటే ఏం చేయాలి.. వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.